**కథ**

# మధుర స్మృతులు

''స్త్రీ – వర్షపు చినుకులాంటిది. ఆకాశం నుంచి జారిపడే ప్రతి వర్షపు నీటి బొట్టూ స్వచ్ఛంగా, నిర్మలంగా, నిష్కల్మషంగా ఉంటుంది. భూమిని చేరిన తర్వాత అది పడిన స్థలాన్ని బట్టి తన స్వభావాన్ని మార్చుకుంటుంది.

స్త్రీ కూడా అంతే!!

యుక్తవయసు వచ్చిన ప్రతి అమ్మాయి తన భవిష్యత్ జీవితం గురించి ఎన్నో ఊహిస్తుంది. వివాహానికి ముందు ఎలాంటి అభిరుచులూ, ఎలాంటి అభిప్రాయాలున్నా పెళ్లయిన తర్వాత తన అస్థిత్వాన్ని కోల్పోయి భర్తలో సగమవుతుంది.

భర్తకు సుస్తీచేస్తే తను క్షీణిస్తుంది. అతనికి ప్రమోషన్ వస్తే తను సంతోషపడుతుంది. ఎలాంటి 'ఇజం' లేకుండా అట్టే ఇమిడిపోయి ఎటువంటి పరిస్థితులతోనైనా సర్దుకుపోగలుగుతుంది.

కానీ మగాడలా కాదు. అతడి సర్కిల్స్ వేరే ఉంటాయి. అందుకే వివాహమయ్యాక కూడా మగాడు తన గర్ల్ ఫ్రెండ్స్ గురించీ, ఇతర స్త్రీల గురించీ ఆలోచిస్తూ బ్రతుకుతుంటాడు. అది అనైతికమని తెలిసినా సరే!!!''

★★★

''ప్రతి మనిషీ ఎపుడో ఒకప్పుడు ఎవరితో ఒకరితో ఏదో విధంగా ప్రేమలో పడతారు''

అప్పటికి నాలుగుసార్లు చదివాను ఆ వాక్యాన్ని! నాకు తెలియనీ నిగూఢమైన అర్థమేదయినా ఉందేమోనని!

నా జీవితంలో అంత స్టుపిడ్ వాక్యాన్ని నేనింతరకూ చూసి ఉండలేదు.

ఇరవై ఒక్క సంవత్సరాల నా వయసులో ఇంతరకూ 'ప్రేమ' నాకంత అవసరం అన్పించలేదు. అసలు ప్రేమనేది ఒకటుందని నాకు గుర్తేలేదు.

> **ప్రేమించిన వ్యక్తిని మరిచిపోవడం అంత సులభంగా సాధ్యమవుతుందా? అతడు–నాకు ప్రేమ రుచి చూపించాడు. అదెంతటి మధురమైనదో, అద్భుతమైనదో, అలౌకికమైనదో...నాకు తెలిసింది అతడి పరిచయం వల్లనే, అతడి సమక్షంలోనే. అంతటి ఆనందాన్ని నాకు పంచి ఇచ్చిన నా ఆ మిత్రుడికి నేనేమిచ్చి ఋణం తీర్చుకోగలను?**

డిగ్రీ అయిన తర్వాత ఎం.కామ్ కరస్పాండెన్స్ చేస్తూ ఒక ప్రైవేటు ఎక్స్‌పోర్ట్ కంపెనీలో ఉద్యోగంలో చేరాను.

పగలంతా కష్టపడి పనిచేసి సాయంకాలం ఇంటికి వచ్చాక ఆఫీసు విశేషాలు చెప్పమంటూ నా చుట్టూ ఉన్న ముగ్గురక్కలూ, ఒక చెల్లీ, అమ్మా...నేను ఆఫీసులో జరిగిన సంఘటనలూ, విశేషాలూ, వాటి పట్ల నా అభిప్రాయం చెబుతుంటే ఉత్సాహంగా వింటూ నాన్న ప్రోత్సాహిస్తే వీళ్ళందర్నీ చూస్తుంటే 'మానవ సంబంధాలన్నీ స్వార్థపూరితమైనవే'నని డిగ్రీ సోషియాలజీలో నేను చదివిన వాక్యాన్ని సమర్థించలేకపోయాను.

వీళ్లంతా 'నా' వాళ్లు అనే ఫీలింగ్ నాకు సంతృప్తినిచ్చేది.

వీటన్నిటికంటే ముఖ్యంగా ఏదో తృప్తి...ఆత్మ సంతృప్తి!!

నేనూ సంపాదించగలను...సంపాదిస్తున్నాను...అనే ఫీలింగ్!!!

మనిషికి తనమీద తనకి 'నమ్మకం' కంటే కావలసింది మరేముంటుంది?

రాత్రి భోజనాలు చేసి మిద్దెమీద మంచం వేసుకుని పడుకుని ఆకాశంలోని చంద్రుణ్ణీ, నక్షత్రాల్నీ చూస్తూ...మనసుకి ఇష్టమైన పాట పాడుకుంటూ...

స్వర్గం – ఎక్కడో ఎక్కడుంది? చూడగలిగితే ...కిటికీ రెక్కలకి ఆవల కన్పించే చెట్లమీద విరబూసిన పువ్వుల్లోనూ, సాయంకాలం కొండచాటు సగం సిలిచిన సూర్యుడిలోనూ, ఇంకా ఆస్వాదించగలిగితే పసిపాపల పెదాలమీది అమాయకపు చిరునవ్వులోనూ ఉంది.

'నా' ప్రపంచమంతా నా యిల్లే. ఒక చిన్న సంతోషకరమైన సంఘటన జరిగినా, ఒక విషాదభరితమైన సంఘటన జరిగినా...దాన్ని మా కుటుంబంతో పంచుకునే దాన్ని. ఇంట్లో నాకు రహస్యాలంటూ ఏమీ లేవు. మనసు విప్పి అన్నీ అందరికీ చెప్పేసేదాన్ని. మాది ''క్లోజ్‌డ్ సర్క్యూట్ రిలేషన్‌షిప్.''

మనం చేసే పనిలో తప్పు లేనపుడు, లేదనిపించినపుడు దాన్ని ఎవరికైనా చెప్పుకోవచ్చు. మనకు రహస్యాలంటూ ఉన్నాయంటే, వాటిని బహిర్గతం చెయ్యకూడదని మనం అనుకుంటున్నామంటే...అవి సమాజంగానీ, మన కుటుంబంగానీ హర్షించని విషయాలై ఉంటాయన్నమాట. ఇదీ నా అభిప్రాయం!!

అయితే నా అభిప్రాయం రెండు నెలల్లో తప్పవుతుందని నేనప్పట్లో ఊహించలేకపోయాను. ఆ రోజు పసుపు రంగు చుడీదార్ మీద అక్కడక్కడా పూవులతో డిజైన్ చేసిన దుపట్టా వేసుకుని దాన్ని మామూలుగా కాకుండా కాస్త స్టైయిల్‌గా మెడకు చుట్టుకుని ఆఫీసుకు వెళ్ళాను. ఆఫీసులో అందరి ముందూ నా అందాన్ని ప్రదర్శించాలని మాత్రం కాదు. ఒక్కో డ్రెస్ మనిషిని ఒక్కో విధంగా చూపిస్తుంది. డ్రస్సుకు తగ్గ అలంకరణ ఉంటే అదింకా అందాన్ని ద్విగుణీకృతం చేస్తుంది. మా చెల్లికి మంచి డ్రెస్‌సెన్స్ ఉంది. అది ఇచ్చిన అయిడియానే ఇది. ఆఫీసుకు వెళ్లేటపుడు అద్దం ముందు నిలబడి ఒక్కసారి చూసుకుంటే...నిజం...నేను నాకే కొత్తగా ముద్దొస్తున్నట్టుగా అన్పించింది.

ఆఫీసుకు వెళ్ళాను.

నిజమే– నా ఊహ తప్పుకాలేదు. మా చెల్లి చెప్పింది వాస్తవమైంది. ఆఫీసులో అతను కొత్తగా చేరాడు. బహుశా ఒక నెలై ఉంటుందేమో! ఎపుడూ తనేమిటో తన పనేమిటో అన్నట్టు మౌనంగా, రిజర్వ్‌డ్‌గా ఉండే అతను నా దగ్గరకొచ్చి అన్నాడు.

''ఈ డ్రస్ మీకు చాలా బావుంది. కొత్తదా?'' అని.

అతనేం చెప్పాడో నాకర్థం కాలేదు. అయ్యాక ''ఊహూ...పాతదే థాంక్స్ ఫర్ యువర్ కాంప్లిమెంట్'' అన్నాను నవ్వుతూ.

అతనక్కణ్ణించి వెళ్ళిపోయాడు నవ్వుతూ.

ఎందుకో తెలీదుగానీ– ఆరోజంతా మనసుకి చాలా సంతోషంగా అన్పించింది. అది 'నేను అందంగా ఉన్నాన'న్న ఆత్మ విశ్వాసంతోపాటు కలిగిన గర్వమో, 'ఒక మగాడ్ని కట్టిపడేయగల అందం నాలో ఉండకపోతే అతడంత ప్రత్యేకంగా నన్నభినందించాల్సిన అవసరమేముంది. అంటే నేను చాలా అందంగా ఉన్నానన్నమాట' అనే సంతోషమో!

ఆరోజంతా మనసునిండా అదే ఆలోచన!!

మీరనుకోవచ్చు. ఇంత సిల్లీ విషయానికి అంత తీవ్రంగా ఆలోచించాలా? అని. కానీ చెప్పాగదా– నేను సంతోషపడటానికి కారణం నా అందానికి సంబంధించిన విషయమైనందుకు. అంతెందుకు. నేనే కాదు మీరైనా అలానే ఆలోచిస్తారనుకుంటాను. కావాలంటే మీరూ ఆలోచించి చూడండి. మీరేదైనా ఒకపని చేసినపుడు దాన్ని మీ ఆపోజిట్ సెక్స్ మెచ్చుకుంటే ఆ విషయాన్ని మీ ఫ్రెండ్స్‌కు చెప్పుకోవడమో, లేకపోతే ఆ విషయం గురిం రెండుమూడు రోజులు తల్చుకోవ

డమ్మో చేసి ఉంటారు.

ఆరోజు రాత్రి నేనిదే ఆలోచనలతో గడుపుతుంటే అమ్మ నా దగ్గరకు వచ్చి అడిగింది. ''ఏమిటే ఆలోచిస్తున్నావ్!'' అని.

నా ఆలోచనలకు కారణం అమ్మకు చెప్పాలనిపించలేదు.

అలా అని నిజం దాచాలనిపించలేదు.

''అమ్మా! ఈరోజు ఆఫీసులో ఒకతను నేను వేసుకున్న డ్రస్ చాలా బావుందన్నాడ ఈరో జంతా ఆ ఆలోచనే మనసులో సుళ్లు తిర ుతోంది. నేనెందుకింతగా ఆ విషయం గురించి లోచిస్తు న్నాను? ఒకవేళ నన్ను మెచ్చుకున్నది అ యికాక అమ్మాయి అయి ఉంటే ఇంతగా ఆలోచి దాన్నా అని ఆలోచిస్తున్నా'' అన్నాను.

అమ్మ ఆశ్చర్యంగా చూసింది.

ఎవరైనా తమ తల్లిదండ్రులకి ఇలాటి యాలు చెప్పరనుకుంటా. చెప్పినా అబ్బాయి గురిం ఆలోచి స్తున్నాను అని చెబుతారేమోగానీ 'ఒక నన్ను అమ్మాయి మెచ్చుకుని ఉంటే ఇలా ఆలోచి ఉండే దాన్నా అని ఆలోచిస్తున్నాన'ని చెప్పరు. బహు అమ్మ అందుకే ఆశ్చర్యపోయింటుంది. నా మెచ్యూ ీ ఆఫ్ థాట్‌కి.

మా అమ్మ నా గురించేమీ చెడ్డగా అన దు. నన్నర్థం చేసుకుంటుంది.

కాసేపటి తర్వాత అమ్మే ఒక పుస్తకం తెచ నా చేతికిచ్చి అందులో నాలుగుపేజీలు చూపి చి నన్ను చదవమంది. ఆ పుస్తకం 'ది కంప్లీట్ ఆఫ్ స్వామి వివేకానంద'.

'....ఆలోచనల పరిణామ క్రమమే మని ఒక మనిషి చేసే పనులు. సమాజంలో అ స్థానం పది మందిలో అతడి వ్యక్తిత్వం,... న్నింటినీ అతడి ఆలోచన నిర్దేశిస్తుంది. ఎ ఆలోచిస్తే అలానే తయారవుతారు...'


'నీ లక్ష్యాన్ని గుర్తుపెట్టుకో. దాని గురిం ఆలోచించు. దాన్నే కలగను. దాని మీ జీవించు. నీ మెదడును, కండరాల్ని మొత్తం శరీరాన్నే ఆ లక్ష్యంతో నింపు. మిగిలిన ఆలోచ న్నింటినీ వదిలిపెట్టు, ఇదే విజయానికి దారి

పుస్తకం మూసివేశాను.

నాకు-నా లక్ష్యం గుర్తొచ్చింది.

అమ్మ మమ్మల్నందర్నీ పెంచడానికి ఎం కష్టపడుతుందో గుర్తొచ్చింది. అమ్మా నాన్నల 'కమ్ ్నికేషన్ గ్యాప్' గుర్తొచ్చింది. అక్కల 'ప్రస్తుత' జీవ విధానం గుర్తొచ్చింది. చెల్లెలి భవిష్యత్తు గుర్తొచ్చింది.

నా బాధ్యతేంటో తెల్సింది.



చిత్రంగా- అతని గురించిన ఆలోచన మరుగునపడిపోయింది.

ఆ రాత్రి ఏదో సాధించాలన్న పట్టుదలతో చాలా ప్రశాంతంగా నిద్రపోయాను.

కానీ-మనిషికి శాశ్వత ఆనందంకంటే తాత్కాలిక ఆనందం చాలా తొందరగా వస్తుంది. అది ఒక రకమైన మత్తునిస్తుంది.

ఆ తర్వాత రోజు కూడా నేనెప్పట్లానే ఆఫీసుకు వెళ్ళా. నన్ను చూసి అతడు నా దగ్గరకు పరుగులాంటి నడకతో వచ్చాడు. మొహంలో ఏదో ఆతృత కన్పడుతోంది. చేతిలో ఏదో వీక్లీ ఉంది.

అతడు నా దగ్గరకొచ్చి అన్నాడు.

''ఈ వీక్లీలో నే వ్రాసిన కథ ప్రింటయ్యింది. నా కథ ప్రింటయిన విషయం మొట్టమొదటిగా నీకే చెప్పాలనుకున్నాను. కానీ నువ్వు ఆలస్యంగా వచ్చావు. ఇప్పటివరకూ నీకోసం ఎంతగా ఎదురుచూశానో తెలుసా?''

నేనేమీ మాట్లాడలేదు.

అతడు చెప్పే విధానాన్ని బట్టి అతడు నాకోసం చాలా సేపట్నుండీ ఆత్రంగా ఎదురుచూస్తున్నాడల్లే ఉంది. అంతకంటే ఎక్కువగా నాకు ఆ విషయం చెప్పిన తర్వాత అతడి ముఖంలోని 'ఆనందం' ఫీలింగ్ నాకు చాలా సంతోషాన్నిచ్చింది.

ఆ రోజు ఆఫీసులో సరిగ్గా పనిచేయలేకపోయాను. మేనేజర్ డిక్టేషన్ ఇస్తుంటే నాలుగైదు తప్పులు దొర్లాయి.

బస్సెక్కి ఇంటికొస్తుంటే ఆలోచనలతో దిగాల్సిన బస్‌స్టాప్‌ని మరచిపోయి వేరేచోట దిగాను. రాత్రి భోజనం చేసి మిద్దెమీద మంచం వేసుకుని పడుకున్నాను. తిరిగి అతడు నా ఆలోచనల్లోకి వచ్చాడు.

''నీ కథ ప్రింటయిన విషయం మొదటగా నాకే ఎందుకు చెప్పాలనిపించింది? అని అడగొద్దు. దానికి నా దగ్గర సమాధానం లేదు. ఎందుకో, ఏమిటో తెలీదు..అలా అన్పించిందతే! దానికి రీజనింగ్‌లూ, లాజిక్‌లూ ఉండవు. అంతెందుకు, నీకు సంతోషాన్నిచ్చే సంఘటనేదైనా జరిగితే దాన్ని నీకిష్టమైన వ్యక్తితో పంచుకుని చూడు. అపుడు తెలుస్తుంది. అందులోని ఆనందమేమిటో''.

అతడు చెప్పిన మాటలు పదేపదే గుర్తొస్తున్నాయి. నా మీద ఎంతిష్టం లేకపోతే అతడు నాకోసం అంతగా ఎదురుచూస్తుంటాడు. దానికంటే ముఖ్యంగా తన సంతోషాన్ని నాతో పంచుకున్న తర్వాత అతడి ముఖంలో నాకు కన్పించిన 'రిలీఫ్', ఆ సమయంలో అతడి అమాయకమైనముఖం... నన్ను కట్టిపడేశాయి.

మొదట్లో నా యిల్లే నా ప్రపంచమనుకున్న దాన్నల్లా అతడి పరిచయం తరువాత నా ప్రపంచం విస్తరిస్తున్నట్టూ నాకు తెలియని ప్రపంచం ఇంకా చాలా ఉన్నట్టూ అదంతా చాలా అందమైనదనీ, మనం ఊహించుకునే దాన్ని వాస్తవంలో చూస్తున్నట్టూ నాకనిపించేది.

ఆ తర్వాత అతడు రోజూ నాతో మాట్లాడేవాడు. విచిత్రం ఏమిటంటే నాతో అతడు మాట్లాడుతుంటే నాకు టైం తెలిసేది కాదు. అసలు ఏ విషయం గురించి మాట్లాడుతున్నామో కూడా తెలీదు. అంత

సడ్డా సుబ్బారెడ్డి

కంటే విచిత్రం అతడు నాతో మాట్లాడుతున్నంతసేపూ నాకు ఆకలి అన్పించదు. దాహం అన్పించదు. మనసు నిండా అదే ఆలోచనలు. నేను దేన్నో జయించానన్న తృప్తి!! 'తృప్తి' ఉంటే మనిషికి నిద్రాహారాలు గుర్తుకు రాకపోవడం సహజమే కదా!!

ఇంతకు ముందు పుస్తకం పట్టుకుని చదవడం మొదలుపెట్టానంటే కనీసం ఒక చాప్టరైనా అదరగొట్టేసే దాన్ని. అతడి పరిచయం తర్వాత పుస్తకం తెరిచినా అవే ఆలోచనలు. అతడి గురించిన ఆలోచనలే.

ఓరోజు ఆఫీసులో ఏదో మాటల సందర్భంలో అతడు నన్ను ఉద్దేశించి అన్నాడు''నీకేమీ తెలీదు. నువు ఇన్నోసెంట్ గర్ల్‌వి'' అని. నాకు చాలా కోపం వచ్చింది.

''నాకేం తెలీదు?'' అన్నాను కోపాన్ని కంట్రోల్ చేసుకుంటూ.

''నీకేమీ తెలీదు'' అన్నాడు.

బహుశా తమాషాకి అన్నాడో నిజంగానే నాకేమీ తెలీదన్నాడోగానీ ఆ విషయం నాకు చాలా కోపం తెప్పించింది. నాకు ఆత్మాభిమానం చాలా ఎక్కువ. జోక్‌గానైనా కూడా నన్నెవరూ నిర్లక్ష్యంగా మాట్లాడకూడదు. అదీ నా పాలసీ ! అందుకే ఇంట్లో కూడా నన్నెవరూ ఏమీ అనరు. అమ్మయితే -''ఎవరో బయటివాళ్ళు అన్లేదు కదా! ఎందుకింత సీరియస్ అవుతావ్? సర్దుకుపోవాలి. వాళ్లేదో అన్నంత మాత్రాన నిజంగా నువు అలానే అవుతావా?'' అంటుంది.

''నిజంగా అలా అవుతానా కానా అన్నది కాదు. నన్నెవరైనా సరే నిర్లక్ష్యం చేసి నా గురించి తేలికగా మాట్లాడితే నేనొప్పుకోను. నాక్కోపం వస్తే నేనెలా ప్రవర్తిస్తానో నాకే తెలీదు'' అంటాను చాలా సీరియస్‌గా.

ఆరోజు ఇక ఆఫీసులో అతనితో అస్సలు మాట్లాడనే లేదు.

అతడేమనుకుంటాడోనని కూడా నేనాలోచించలేదు.

ఆరోజు బాగా పనిచేశాను-మనసు పెట్టి. చాలా రోజుల తర్వాత నేను మనస్ఫూర్తిగా పనిచేయడం అదే!

కానీ కొద్దిసేపే.

రాత్రి ఇంట్లో దిగులుగా కూర్చుని వుంటే అమ్మ అడిగింది-''వసూ! ఏమిట్రా దిగులుగా ఉన్నావ్?'' అని.

అమ్మకు కారణం చెప్పాను. చెల్లి కూడా అది విన్నది.

''అతడన్న మాటకి నువ్వెందుకంత బాధపడతావ్? నిజమే. ఆడవాళ్లకు అన్ని విషయాలూ తెలీవు. తెలియకూడదు కూడా'' అని అమ్మ అన్నది.

నేను బాధపడతానేమోనని అమ్మ నన్ను సర్దిచెబుతుందో, లేక నిజంగా అమ్మ చెప్పేది నిజమో....నాకైతే అర్థం కాలేదు.

చెల్లి మాత్రం ''అతనితో మాట్లాడటం మానేసెయ్ అక్కా'' అంది. అది చెప్పింది సబబేననిపించింది. బహుశా అలానే చేసి ఉండేదాన్నేమో. ఆ తర్వాత రోజు ఆఫీసులో నేనూహించని సంఘటన జరగకపోయి ఉంటే...

ఆరోజు నేవెళ్లేసరికి అతడు చేతిలో పేపర్లేవో పట్టుకుని నా ఎదురుగా వస్తూ మన కంపెనీకి ఏయే ప్రావిజన్స్ అప్లయ్ అవుతాయో, గవర్నమెంట్ ఎక్స్‌పోర్ట్ పాలసీ ఏమిటో ఒక సెమినార్ కండక్ట్ చేస్తున్నారు. మనిద్దరం ఆ సెమినార్‌కు అటెండ్ అయి దాని గురించి తెలుసుకురావాలని మేనేజ్‌మెంట్ నోటీస్ పంపించింది. ఇదిగో నోటీస్.. అంటూ నా చేతికిచ్చాడు.

అతడెంత సంతోషంగా ఫీలవుతున్నాడో, నాతో పాటూ తనూ రావాలని ఎంత ఉబలాటపడుతున్నాడో అతని ముఖం చూస్తేనే తెల్సిపోతుంది.

నిజమే- అందులో మా ఇద్దరి పేర్లూ రాసి ఉన్నాయి.

నేన్రానని ఎలా చెప్పగలను. ఎంత కాదనుకున్నా నా మనసుకి దగ్గరైన మొట్టమొదటి మగాడు. అంతకంటే -అతనితో వెళ్లాలంటే నాకూ మనసులో సంతోషంగానే ఉంది. మనసులో ఆనందం, పైకి సంతోషంగా లేనట్లు కన్పించేలా ప్రవర్తించడం...నాకు చేతకాదు. అందుకే సరేనన్నాను.

ఆ తర్వాత రోజు మధ్యాహ్నం నుంచి పదిహేనురోజులు మేం సెమినార్‌కు వెళ్లాం. వెళ్లేటపుడూ, తిరిగివచ్చేటపుడూ బస్సులోనూ, లోకల్ ట్రైన్‌లోనూ మేమిద్దరమూ పక్కపక్కనే కూర్చునేవాళ్లం. ప్రయాణిస్తున్నంత సేపూ అతడు ఏదేదో చెబుతుంటే వాడు. నేను అతన్నే చూస్తూ వింటుండే దాన్ని. విచిత్రం ఏంటంటే అతడేమీ మాట్లాడకపోయినా కేవలం అతణ్ణి చూస్తుంటేనే నాకు టైం గడిచిపోయేది. అతనికి ఆ విషయం తెలీదు. బహుశా నన్ను చూసి అతడూ అలానే ఫీలయ్యేవాడేమో నాకు తెలీదు.

నేనంటే అతనికి చాలా ఇష్టమని అతడి మాటల ద్వారా, చేతల ద్వారానూ తెలిసిపోతుంది. విచిత్రం ఏంటంటే అతడన్నా కూడా నాకూ చాలా ఇష్టమేనేమో లేకపోతే ఎక్కువగా అతడి సమక్షంలోనే ఎందుకు గడపాలనిపిస్తుంది?

ఆ తర్వాత రోజనుకుంటా. మేమిద్దరం ట్రైన్‌లో వస్తూన్నపుడు ఏదో విషయం గురించి చర్చిస్తూ ''ఇదంతా నీకెందుకు చెబుతున్నానో తెలుసా? నీకు ఒక సంతోషకరమైన లేదా బాధాకరమైన సంఘటన జరిగితే దాన్ని నువ్వు మీ ముగ్గురక్కలూ, చెల్లీ, అమ్మా నాన్నలతో పంచుకుంటావ్. మరి నాకెవరున్నారు నువు తప్ప. అందుకే నాకేం జరిగినా...అది మంచిదిగానీ, చెడుదిగానీ మొట్టమొదటగా నీకే చెప్పుకోవాలనిపిస్తుంది. అందుకే ఆరోజు కథ ప్రింటయిన విషయం ఈ రోజు ఈ విషయం గురించీ నీకు చెబుతున్నాను'' అన్నాడు.

నిజమే. ఎక్కడో రెండువందల యాభై కిలోమీటర్ల దూరం నుంచి వచ్చి ఇక్కడ ఉద్యోగం చేస్తున్నాడు. అతనికి నేను తప్ప మరెవరున్నారు? అతని సంగతి సరే. మరి నా సంగతేంటి? ఎం.కామ్ మొదటి సంవత్సరం పాసయ్యానని తెలిసినప్పుడు మా ఇంట్లో వాళ్ళకంటే ముందుగా అతనికే ఆ విషయం ఎందుకు చెప్పాలనిపించింది? అంటే...నా ఫీలింగ్స్ అతడి ఫీలింగ్సూ ఇంచుమించు ఒకటేనన్నమాట.

మేం ట్రైన్ దిగి వస్తుంటే అతడన్నాడు-''నేను డిగ్రీలో ఉన్నప్పుడు ఓ కథ రాశాను?'' అని.

''ఏమిటీ? అప్పట్నుండే రాసేవాళ్ళా?'' అడిగాన్నేను.


''అవును. అది ఇలా ముగుస్తుంది. 'ఒక మనిషి డైరీ చదివితే అతడి జీవితం తెలుస్తుందంటారు' అని, అప్పటి సంగతేమోగాని ఇప్పుడు మాత్రం అంతా నీతోనే నిండిపోయింది''

అతడన్న మాట విని నా గుండె బరువెక్కింది.

గుండెల్లోకి అనిర్వచనీయమైనదేదో దూరి నన్ను కలవరపెడుతున్నట్టు తియ్యటి బాధ (?)!

ఆరోజు రాత్రి నాకు నిద్రలేదు. ఆరోజు రాత్రేకాదు అంతకుముందు చాలా రోజుల్నుంచి నిద్రసరిగా లేదు.

ఆలోచనలు! ఆలోచనలు! ఆలోచనలు!!!




నేనేమి ఆలోచిస్తున్నానో నాకు తెలీదు. ఏ విషయం గురించి ఆలోచిస్తున్నానో కూడా తెలీదు. మొత్తానికి ఆలోచిస్తున్నాను. ఆ ఆలోచనలన్నిటికీ కేంద్రబిందువు 'అతడు'.

తర్వాత రోజు నేనాఫీసుకి వెళ్ళేటప్పటికి తన డైరీ తెచ్చి నాకు చూపించాడు. నేను పరిచయమైన తర్వాత నా పేరు లేని పేజీ అంటూ లేదు. ప్రతి పేజీలోనూ నా గురించే రాసి ఉంది. అదంతా చూసి ఓ పక్క సంతోషంగా ఉంది. మరోపక్క వేదన (?)గా ఉంది.

నేనన్నాను- ''నా పేరెందుకు రాశావ్?

అయినా ఇలాటి చిన్నచిన్న విషయాలు డైరీలో రాసు కుంటారా ఎవరైనా''

''నిజమే! ఇవి చాలా చిన్న విషయాలే. కా అవి జరుగుతున్నప్పుడు నాకెంత సంతోషాన్నిచ్చాయో వాటి గురించి తల్చుకుంటే నాకెంత సంతోషాన్నిస్తాయో నాకు మాత్రమే తెల్సు. వాటిని తల్చుకుంటే అవి నీకు ంత సంతోషాన్నిచ్చాయన్నది నీకూ తెల్సు. ఇవన్నీ పరికీ చెప్పుకోలేనివి. ఎండలో మనిద్దరమూ నడిచి స్తున్న ప్పుడు నేన్నీకు గొడుగు పట్టినప్పుడూ, ట్రైన్‌లో నువు నా పక్కన ఉన్నప్పుడు ప్రపంచాన్నే జయిం నంత సంబరంతో నేనెంత సంతోషంగా ఫీలయ్యానో... ఇవన్నీ వేరేవాళ్ళకు చెప్తే వాళ్ళకు చాలా పేలవంగా నిపిం చచ్చు. మన ఫీలింగ్స్‌గానీ, అవతలి వ్యక్తిమీ మన అభిమానాన్నిగానీ వ్యక్తపరచడంలో కన్నా, వ్య రచక పోవడంలోనే ఎక్కువ ఆనందం ఉంటుంది. అందుకే ఇవన్నీ డైరీలో రాసుకున్నాను''

అతడి ఒక్కో మాటా నన్ను మెస్మరైజ్ చేస్తు టనిపి స్తుంది.

అతడు చెప్పిన మాటవిని ''నీకేమీ అని వడం లేదా?'' అన్నాను.

''దేని గురించీ...?'' అన్నాడతడు. బహు నేనే మడిగానో అతడికి అర్థం కాలేదనుకుంటా.

నాకేం చెప్పాలో అర్థం కావట్లేదు. మొత్తాని నాకేదో అవుతున్నట్టనిపిస్తుంది. శరీరం గురించిన లోచన లేదు. మనసు మొద్దుబారిపోయింది. ఆలోచి వడం అస్సలు లేదు. అసలు ఆలోచనలేమీ కలగడం లేదు. కేవలం అతడూ, అతడి గురించిన ఆలోచన !!

గుండెల మీద చెయ్యివేసుకొని-''గుండెల్లో నాకేదో అవుతున్నట్టనిపిస్తుంది. నీకేమీ అన్పించడం లేదా?'' అన్నాను. ఎందుకో తెలీదుగాని నాకు మనస్ఫూర్తిగా ఏడవాలనిపిస్తుంది.

''నిన్న సాయంకాలం వరకూ నాకూ అలా అన్పి స్తుండేది. నా సంతోషాన్ని, నా ఫీలింగ్స్‌నూ, నువ్వంటే నాకెంతిష్టమో...ఇవన్నీ నిన్న సాయంకాలం ట్రైన్‌లో వస్తున్నప్పుడు నీకు చెప్పినప్పటి నుంచి నాకు హృదయం తేలికైనట్టనిపించింది''

''సరిగ్గా అప్పట్నుంచీ..నువు చెప్పి నవన్నీ విని నాకు గుండె బరువెక్కినట్టని పించింది. రాత్రి అసలు నేను నిద్రపో లేదు తెలుసా?'' నేను ఏడుస్తూ చెప్పాను.

''ఎందుకు?''

''రాత్రంతా నీ గురించే ఆలోచిస్తు న్నాను''

అతడేమీ మాట్లాడలేదు. బహుశా నా నుంచి ఇలాంటి సమాధానాన్ని ఊహించి ఉండడు.

అపుడు హఠాత్తుగా నాకొక ఆలో చన వచ్చింది. అది-ఇది ప్రేమా? అంటే నేనతన్ని ప్రేమిస్తున్నానా? అసలు ప్రేమించినపుడు ఇలాంటి ఫీలింగే కలుగుతుందా?

అంతే...మొట్టమొదటిసారిగా నా కాళ్లకింద భూమి కంపించినట్లయింది. ఇన్ని రోజులూ అతడు నాకు ఫ్రెండని, మాది మామూలు స్నేహమేననీ, కాకపోతే మా ఇద్దరికీ ఒకరంటే మరొకరికి చాలా 'ఇష్టమనీ' అను కుంటున్నానే తప్ప ఆ ఇష్టమే 'ప్రేమ' అనే ఆలోచన కలగలేదు.

ఒకవేళ ఇది ప్రేమయితే దీని గమ్యం ఏమిటి? పరి ణామాలు ఎలా ఉంటాయ్? ఇవే ఆలోచనలతో ఆరోజు ఇంటికెలా వెళ్లానో నాకు తెలీదు. మనసులో ఏమీ లేవు...అనుభూతులు, జ్ఞాపకాలు, సంఘట నలూ, చివరికి అమ్మా నాన్నా చెల్లీ అక్కలూ...ఎవరూ లేరు. ఉన్నది అతడే కేవలం అతడొక్కడే!!

ఇంటికొచ్చి అద్దంలో ముఖం చూసుకున్నాను.

నిజం-అద్దంలో నా ముఖం నాకు కన్పించలేదు. అతడు కనబడ్డాడు.

అపుడు ఒక సందేహం కలిగింది.

''అతన్ని చూడకపోతే నేనుండలేనేమో. నేను బ్రత కలేనేమోనని'' అంతే నా గుండె వేగం పెరగడం ప్రారం భించింది.

తల తిరుగుతున్నట్టనిపించి నేను స్పృహ కోల్పోతు న్నట్టు అన్పించి కిందపడిపోవడం మాత్రం తెలు స్తుంది.

★★★

''తొలి ప్రేమలో అవతలి వ్యక్తికోసం ఎదురుచూపు ఉంటుంది. ఎపుడూ ఆ వ్యక్తికి సమీపంలోనే ఉండాలని ఉంటుంది. ఆ వ్యక్తి రెండు రోజులపాటు కనిపించక పోతే డల్‌గా ఉంటుంది. ఇది చాలా గొప్ప అనుభవం. మధురమైనది, బాధాకరమైనది కూడా.

ఒకసారి ఈ అనుభూతి ఒక వ్యక్తి మీద కలిగాక మరోసారి మరొకరిమీద అంతే అనుభూతి కలగటం చాలా కష్టం.

నాకిప్పుడు ఇద్దరు పిల్లలు. కొన్ని కారణాల వలన మరో వ్యక్తితో నా పెళ్లయింది. నా భర్త ఇన్‌కంటాక్స్ ఆఫీ సర్. చాలా మంచివాడు. నా సంతోషమే అతడికి కావల సింది. తన గురించి అసలు పట్టించుకోనే పట్టించు కోడు. ఎపుడూ నేనందంగా కనబడాలనీ, నేను సంతో షంగా నవ్వుతూ ఉండాలనీ, నా సంతోషం కోసం ఏ పని చేయడానికైనా తాపత్రయపడుతుంటాడు. నేను అతడి ప్రాణాలడిగితే ఖచ్చితంగా నవ్వుతూ ప్రాణాలిచ్చేరకం. అంత ప్రేమ నేనంటే! అతడిని నేనూ అంతే ప్రేమిస్తు న్నాను!!

కానీ- ముందే చెప్పాగదా తొలిప్రేమ 'అనుభూతి' గురించి. ఒకరి మీద ఒకసారి ఒక ఫీలింగ్ కలిగితే 'అంతే' ఫీలింగ్ వేరొకరిమీద కలగడం చాలా కష్టం అని అనుభవంలో అర్థమైంది.

ఎపుడైనా-రైల్లో కిటికీ పక్కన కూర్చుని వెళ్తూ బయట కన్పించే ప్రకృతి దృశ్యాలను చూస్తున్నపుడో, కరెంట్ పోయినపుడు ఒంటరిగా కూర్చుని చిక్కటి చీక ట్లలోకి చూస్తున్నపుడో, పౌర్ణమినాటి శశిరేఖలు కొబ్బరి చెట్ల ఆకుల సందుల్లోంచి భూమ్మీద పడిన క్రీనీడల్లోనో, సముద్రతీరాన ఒంటరిగా నిలబడి దూరంగా భూమి ఆకాశం కలిసేచోటును తదేకంగా చూస్తున్నపుడో, ఎవరో ఒక చిత్రకారుడు తన ఊహలకు ప్రాణమిచ్చిన దృశ్యాన్ని చూస్తుంటేనో...నాకు అతడు గుర్తొస్తాడు. అతడి సాన్నిహిత్యం గుర్తొస్తుంది. అతడి ఒక్కోమాటా గుర్తొస్తుంది. హృదయాన్ని ఎవరో మెలితిప్పి పట్టుకున్న ట్టనిపించి భారమవుతుంది.

ఆ సమయంలో నేను ఒంటరిగా ఉంటే- ఏడు స్తాను...మనస్ఫూర్తిగా ఏడుస్తాను.

పదిమందిలో ఉంటే తలపక్కకి తిప్పి హృదయభా రాన్ని అణచుకోవడానికి ప్రయత్నిస్తాను. ఆ ప్రయ త్నంలో కొన్నిసార్లు విఫలమవుతుంటాను కూడా!

ప్రేమించిన వ్యక్తిని మరిచిపోవడం అంత సుల భంగా సాధ్యమవుతుందా? అతడు-నాకు ప్రేమ రుచి చూపించాడు. అదెంతటి మధురమైనదో, అద్భుతమై నదో, అలౌకికమైనదో...నాకు తెలిసింది అతడి పరి చయం వల్లనే, అతడి సమక్షంలోనే. అంతటి ఆనం దాన్ని నాకు పంచి ఇచ్చిన నా ఆ మిత్రుడికి నేనేమిచ్చి రుణం తీర్చుకోగలను?

అందుకే- అతడు గుర్తొచ్చినపుడల్లా నా కన్నీళ్లు కానుకగా సమర్పిస్తాను. తమ జీవితంలో ఇంతటి బలమైన సంఘటన జరిగి ఉంటే...మగాళ్లేకాదు...ఆడవాళ్లు కూడా తమ వివాహమయ్యాక కూడా వాటి గురించే తల్చుకుంటూ జీవిస్తుంటారని నా ఉద్దేశం. ఇప్పటి లాగా నేనాలోచిస్తున్నట్టుగా అది అనైతికమైనా సరే!!

కొంచెం ఆనందం...ఆలోచ నలు...జ్ఞాపకాలు...మళ్లీ అంతలోనే విషాదం...అదే జీవితం....!!!

★

